# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 14-03-2016**

వచ్చే నెల 4న ఢిల్లీలో నిర్వహించే ప్రపంచ జల సదస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావును కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ఉమా భారతి ఆహ్వానించారు. రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రారంభించే ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారు. ఆయా దేశాల్లో అవలంభించే జల విధానంపై చర్చ జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా అమలు చేస్తున్న 'మిషన్ కాకతీయ'పై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇవ్వాల్సిందిగా ఆమె ఆహ్వానించారు. మిషన్ కాకతీయకు కేంద్ర నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. సోమవారం సాయంత్రం ఉమా భారతి సిఎంకు ఫోన్ చేసి మాట్లాడారు.

**సిపిఆర్ఓ టు సిఎం**